www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 28 డిసెంబర్ 2024

5

తూర్పుగోదావరి

కిశోర బాలికల వికాసంపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - చాగల్లు

మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి అధ్యక్షతన కిశోర బాలికా వికాస్‌పై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడారు. 14 నుంచి 18 ఏళ్ల మధ్య వయసున్న బాలికల వ్యక్తిత్వ అభివృద్ధి, ఆరోగ్యం, విద్య, సామాజిక స్థాయిలో భాగస్వామ్యాన్ని పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. బాలికలకు ఆరోగ్య పరీక్షలు, పోషకాహారం, బాలికల విద్యాభ్యాసం, నైపుణ్య అభివృద్ధికి చర్యలు వంటి వాటిని ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి ఆర్.శ్రవణ్ కుమార్, ఎంఇఒ సుధాకర్, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు, స్కూల్ టీచర్లు, విఒఎలు, ఎఎన్ఎంలు, గ్రామ మహిళా సంరక్షణ అధికారులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

మహాసభకు అంతా సిద్ధం

- శని, ఆదివారాల్లో నిర్వహణకు ఏర్పాట్లు
- నేడు ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ
- హాజరుకానున్న సిపిఎం రాష్ట్ర నాయకులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

సిపిఎం తూర్పు గోదావరి జిల్లా 24వ జిల్లా మహాసభకు సర్వం సిద్ధమైంది. ఎర్రజెండాలు, తోరణాలతో నగరం అరుణవర్ణాన్ని పులుముకుంది. శని, ఆదివారాల్లో మహాసభను నిర్వహించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మహాసభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, మంతెన సీతారాం హాజరు కానున్నారు. జిల్లాలో సీనియర్ నాయకులు జిఎస్.బాలాజీ దాస్, బిబి.నాయుడు స్ఫూర్తితో సిపిఎం నాయకత్వం భవిష్యత్తు కార్యచరణకు దిశ, నిర్దేశం చేసుకోనుంది.

ఈ సందర్భంగా తొలి రోజు రాజమహేంద్రవరంలోని కోటిపల్లి బస్టాండ్ వద్ద బహిరంగ సభను నిర్వహించనున్నారు. ఈ సభలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, మంతెన సీతారాం మాట్లాడనున్నారు. అనంతరం ఆదివారం ఉదయం 9 గంటలకు రౌతు తాతాలు కళ్యాణ మండలంలో ప్రతినిధుల సభ జరుగుతుంది. ఈ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎవి నాగేశ్వరరావు హాజరు కానున్నారు. ఈ మహాసభ ప్రతినిధుల వేదికకు కామ్రేడ్ ఆర్.సత్యనారాయణ (ఆర్ఎస్ నగర్) కామ్రేడ్ బి.రాజులోవ వేదికగా నామకరణం చేశారు.

మధ్యాహ్నం 2 గంటలకు ప్రజా ప్రదర్శన

మహాసభ నేపథ్యంలో నగరం ముస్తాబైంది. మున్సిపల్ స్టేడియం రోడ్డు, కోటిపల్లి బస్టాండ్, శ్యామలా సెంటర్, రంబ ఊర్వశి థియేటర్ రోడ్డు ఎర్రజెండాలతో రెప రెప లాడుతున్నాయి. ఈ ప్రజాప్రదర్శనలో డప్పు కళాకారులు, రెడ్‌షర్ట్ వాలంటీర్లు కవాతు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు మున్సిపల్ స్టేడియం నుంచి ప్రజాప్రదర్శన ప్రారంభం కానుంది. అనంతరం 3 గంటలకు కోటిపల్లి బస్టాండ్ ఆవరణలో బహిరంగ సభ జరగనుంది. ఈ సభకు జిల్లా కార్యదర్శి టి.అరుణ్ అధ్యక్షత వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యేలా నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

జెండాలను కడుతున్న సిపిఎం కార్యకర్తలు

తాళ్లపూడిలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజా సమస్యలపై చర్చలు

జిల్లాలో వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ మహాసభల్లో విస్తృత చర్చ జరగనుంది. జిల్లాలో అత్యధిక మంది వ్యవసాయంపై ఆధార పడి జీవిస్తున్నారు. పాలక పక్షాలు రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబించటంతో సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువైంది. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతాంగానికి పరిహారం అందని ద్రాక్షలా మారుతోంది. ముఖ్యంగా కౌలు రైతుల ఇబ్బందులను పాలక పార్టీలు పెడచెవిన పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో రైతాంగ సమస్యలపై చర్చ జరగనుంది. అదే విధంగా పరిశ్రమలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో యాజమాన్యాల మొండి వైఖరి కారణంగా ఉద్యోగ కార్మికులకు అనేక సవాళ్లు ఎదురౌతున్నాయి. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత, మైనార్టీలపైనా దాడులు పెరిగాయి. ఇటువంటి సమస్యలను చర్చించటంతో పాటు నిరుద్యోగం, మహిళల రక్షన తదితర అంశాలు చర్చించడటంతో పాటు గత మూడేళ్ల కాలంలో జరిగిన ప్రజా ఉద్యమాల సమీక్ష నూతన లక్ష్యాలను నిర్ధేశించుకుని భవిష్యత్తు కార్యచరణను రూపొందంచుకోనున్నారు. అదే విధంగా పట్టణ, గ్రామీణ నివాస ప్రాంతాలలో ప్రజల మౌళిక వసతులు, భారాలు, పన్నులు, విద్యుత్ ఛార్జీలు, రహదారులు, తాగునీరు తదితర అంశాలు ఈ మహాసభలో చర్చకు రానున్నాయి. జిల్లాలోని 19 మండలాలు, 1 కార్పొరేషన్, 2 మున్సిపాలిటీల పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించనున్నారు.

మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

తాళ్లపూడి : తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఈ నెల 28, 29 తేదీల్లో జరిగే సిపిఎం జిల్లా మహాసభ గోడ పత్రికను ఆ పార్టీ నాయకులు శుక్రవారం తాళ్లపూడిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఎం.సుందరబాబు, జువ్వల రాంబాబు మాట్లాడారు. 28న రాజమహేంద్రవరంలో ప్రజా ప్రదర్శన నిర్వహిస్తారన్నారు. 29న ప్రతినిధుల సభ జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. వివిధ రంగాల కార్మికుల ఉపాధికి ఆటంకం కలుగుతుందన్నారు. వీటన్నింటిపై మహాసభలో చర్చించి కార్యాచరణ ప్రకటిస్తారన్నారు. రాజమహేంద్రవరంలో జరిగే ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్‌కె.బాబ్జి, వి.నరసింహామూర్తి, రైస్ మిల్ కార్మిక సంఘం నాయకులు పాలొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

కొత్త ఓపెన్ రీచ్‌లపై నివేదిక ఇవ్వాలి

అధికారులకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

కొత్తగా ప్రారంభించిన ఇసుక ఓపెన్ రీచ్‌లలో తనిఖీలు చేసి ఆ నివేదికను అందించాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఒపెన్ రీచ్‌ల సామర్థ్యంపై నివేదిక అందించాలన్నారు. ఇసుక న్యూ పాలసీ విధానంలో జిల్లాలో 17 ఒపెన్ రీచ్‌ల్లో 1,46,249 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. ఇప్పటి వరకు 47,755 మెట్రక్ టన్నులను వినియోగించుకున్నామన్నారు. రీచ్‌ల్లో మిగిలిన ఇసుక నిల్వలపై ఇరిగేషన్, మైన్స్, రెవెన్యూ అధికారులు ఉమ్మడి తనిఖీలు చేసి నివేదిక అందించాలన్నారు. చిడిపి, కాకరపర్రు, కుమారదేవరం ములకల్లంక, కాటవరంలో 9 ఓపెన్ రీచ్‌లు నీట మునిగి ఉండటంతో కార్యకలాపాలు నిలిచిపోయాయన్నారు. దీనిపై వెంటనే తనిఖీలు నిర్వహించి నివేదికలు అందించాలన్నారు. ఇకపై ప్రతి సోమవారం డిఎల్ఎస్ఎ సమావేశం నిర్వహించాలన్నారు.

డీ సిల్టేషన్ ప్రాంతాల్లో ఇసుక కార్యకలాపాల నిర్వహణకు సంబంధించి , బోట్స్ మెన్ సొసైటీలకు కేటాయింపు విషయంపై గోదావరీ హెడ్ వర్క్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ముందస్తు అనుమతి ఇవ్వడంపై వివరణ ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇదే విషయంపై ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు మినిట్స్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. సమావేశంలో భాగంగా 10 ఓపెన్ ఇసుక రీచ్‌ల్లో సెమీ మెకనైజ్డ్ విధానంపై సూచనలు జారీ చేయాలన్నారు. పర్యావరణ అనుమతులు తదుపరి పబ్లిక్ హీరింగ్ చేపట్టాలన్నారు. జిల్లాలో కొత్తగా ఆరు ఓపెన్ రీచ్‌లను గుర్తించామన్నారు. వీటికి సంబంధించి జియో గ్రాఫికల్ సంఖ్య ఆధారంగా రీచ్‌లను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో జెసి ఎస్.చిన్నరాముడు, అదనపు ఎస్పి ఎన్‌బిఎం.మురళీకృష్ణ, ఆర్‌డిఒలు కృష్ణనాయక్, రాణి సుస్మిత, మైన్స్ అధికారి డి.ఫణి భూషణ్‌రెడ్డి, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

క్రీడాకారునికి అండగా యువగళం

ప్రజాశక్తి - తాళ్లపూడి

ఇండోనేపాల్ టెన్నిస్ బాల్ క్రికెట్‌లో ఆడేందుకు అవకాశం వచ్చినప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో వెళ్లలేకపోతున్న అన్నదేవరపేట గ్రామానికి చెందిన కొండే అనిల్ అనే క్రీడాకారునికి యువగళం అండగా నిలిచి రూ.50వేల ఆర్థిక సాయాన్ని అందజేసింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తేవడంతో పాటు మరి కొంతమంది క్రీడాకారులను తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జివి.ప్రసాద్, కూచిపూడి లక్ష్మణరావు, కాకర్ల సత్యేంద్ర, కె.నరేంద్ర, ఎల్.ఆదిత్య, టి.భరత్, కె.సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం మార్కొండ పాడు అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. అంగన వాడీలు పుష్పరాజ్యం, జ్యోత్స్న, రమాదేవి ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెక్టర్ సూపర్‌వైజర్ శిరీష హాజరయ్యారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మానసిక వికాసానికి, ఐక్యతకు దోహదం చేస్తాయన్నారు. అనంతరం పిల్లలతో కేక్ కటింగ్ నిర్వహించి స్వీట్లు పంచారు.

నేడు తాళ్లపూడిలో వైద్యశిబిరం

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి మండలం మానవతా శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని మండల అధ్యక్షుడు అంకెం సురేష్ తెలిపారు. తాళ్లపూడిలోని సొలస సత్యనారాయణ దమయంతి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మానవతా శాఖ మండల గౌరవ చైర్మన్ సింహాద్రి జనార్ధనరావు ప్రారంభిస్తారన్నారు. రాజమహేంద్రవరం జిఎస్ఎల్ ఆసుపత్రికి చెందిన 30 మంది వైద్యులు వైద్య సేవలు అందిస్తారన్నారు.

విద్యుత్ భారాలపై వైసిపి నిరసన

ప్రజాశక్తి - యంత్రాంగం

విద్యుత్ ఛార్జీలపై వైసిపి పోరుబాట పట్టింది. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో నిరసన ర్యాలీలు, బైకు ర్యాలీలు నిర్వహించింది. సబ్ స్టేషన్ల వద్ద ధర్నాలు నిర్వహించి విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రాలను అందించింది.

రాజమహేంద్రవరం రూరల్ : రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల అదనపు భారాలపై వైసిపి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఆధ్వర్యంలో కోటిపల్లి బస్టాండ్ నుంచి గోదావరి గట్టున ఉన్న విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ కార్యాలయం వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రజలపై విద్యుత్ భారాలను తగ్గించాలని, సర్‌ఛార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

రాజానగరం: పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని వైసిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎంఎల్ఎ జక్కంపూడి రాజా డిమాండ్ చేశారు. రాజానగరంలో వైసిపి కార్యాలయం నుంచి గాంధీ బొమ్మ సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రాంతీయ విద్యుత్ కార్యాలయం ఆవరణలో ధర్నా చేశారు. ఎఇ సుధాకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జక్కంపూడి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అని తప్పుడు హామీలిచ్చి అధికారంలోకొచ్చిందన్నారు. ప్రజలపై వేసి రూ.15 వేల కోట్ల విద్యుత్ భారాలను తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిఇ మండల కన్వీనర్ దూలం పెద్ద, జడ్‌పిటిసి సభ్యులు వాసంశెట్టి పెద్ద, మండల పరిషత్ ప్రజా పరిషత్ సలహాదారుడు మండారపు వీర్రాజు, కుందేటి ప్రసాద్, గంగిశెట్టి సోమేశ్వరరావు, మేడా గురుదత్త ప్రసాద్, ప్రగడ చక్రి తదితరులు పాల్గొన్నారు.

చాగల్లు : కొవ్వూరు నియోజకవర్గంలో వైసిపి ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు ఆధ్వర్యంలో నిరసనలు జరిగాయి. చాగల్లు ఎంపిపి మట్టా వీరాస్వామి ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షులు దుర్గా మల్లేశ్వరరావు, దానవరం సర్పంచ్ మద్దుకూరి రవిప్రసాద్, ఎస్.ముప్పవరం సర్పంచ్ ముప్పిడి మహాలక్ష్మి నందిగంపాడు సర్పంచ్ కుదప రాంబాబు, గెడ శ్యామ్, బొర్రా రజిని, ఇంటి వీర్రాజు, బర్రె రాజు ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు.

గోపాలపురంలో నిరసన ర్యాలీలో పాల్గొన్న మాజీ హోం మంత్రి తానేటి వనిత తదితరులు

గోపాలపురం : ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని హోం మంత్రి తానేటి వనిత అన్నారు. వైసిపి రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి .జగన్ పిలుపు మేరకు విద్యుత్ ఛార్జీల బాదుడుకు వ్యతిరేకంగా పోరుబాట కార్యక్రమం చేపట్టారు. గోపాలపురం చెక్‌పోస్ట్ సెంటర్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యుత్ సబ్‌స్టేషన్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఎడిఒ వి.రవిశంకర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపిపిలు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిక్కవోలు : పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని అనపర్తి మాజీ ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో అనపర్తిలో వైసిపి నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక వైసిపి కార్యాలయం నుంచి దేవీచౌక్ వరకు ర్యాలీ సాగింది. అనంతరం అక్కడ ధర్నా నిర్వహించారు. తరువాత దుప్పలపూడి విద్యుత్ సబ్ స్టేషన్ వరకూ ర్యాలీని కొనసాగించారు. విద్యుత్ శాఖ ఎఇకి డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, జడ్‌పిటిసి సభ్యులు, ఎంపిపిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నర్సరీలో కర్ణాటక అధికారులు

ప్రతీ నర్సరీ ఒక ప్రయోగశాలే...

ప్రజాశక్తి- కడియం

కడియం మండలంలో విస్తరించిన ప్రతి నర్సరీ ఓ ప్రయాగశాలేనని, ప్రతి రైతూ ఓ శాస్త్రవేత్తేనని కర్ణాటక రాష్ట్రం హార్టికల్చర్ డిడి విశ్వనాథ శర్మ అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో పలు జిల్లాలకు చెందిన 25 మంది ఉద్యానవన శాఖ అధికారులు కడియం మండలంలో శ్రీ సత్యదేవ నర్సరీ, పల్ల వెంకన్న నర్సరీ, శ్రీ సత్యనారాయణ నర్సరీ, శ్రీ వెంకట శ్రీనివాస నర్సరీ, శ్రీ గౌతమి నర్సరీలను సందర్శించారు. నూతనంగా రూపుదిద్దుకుంటున్న పలు రకాల మొక్కలను శ్రీదుర్గా నర్సరీ అధినేత పెద్దిరెడ్డి శ్రీనివాసు ఆధ్వర్యంలో పరిశీలించారు. వివిధ పండ్ల జాతి మొక్కలతో పాటు సప్త వర్ణాల దళాలు, పుష్పాలతో చూపరులను కనువిందు చేస్తున్న మొక్కలను పరిశీలించారు. ప్రపంచంలో గల వింతైన మొక్కలు ఈ ప్రాంతంలోనే ఉత్పత్తి చేయడంపై రైతులను అభినందించారు. అనంతరం కడియపులంక అంతర్రాష్ట్ర పూల మార్కెట్‌ను పరిశీలించారు. మార్కెట్ విధి విధానాలపై మార్కెట్ యాజమాన్యం నుంచి అడిగి తెలుసుకున్నారు. కర్ణాటక ఉద్యానవన అధికారులకు పుల్లా పెద్ద సత్యనారాయణ, గంగుమళ్ల సత్యనారాయణ, పల్లా సత్తిబాబు, మల్లు పోలరాజు, మార్గాని సత్యనారాయణ, చిలుకూరి త్రిమూర్తులు, మార్గాని వీరబాబు, పాఠంశెట్టి బాబ్జి, పాఠంశెట్టి బూరయ్య తదితర రైతులు ఈ మొక్కల యొక్క విశిష్టతను వివరించారు.

సీయోను చర్చికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - గోకవరం

శిథిలావస్థలో ఉన్న సీయోను ప్రార్థనా మందిరం మరమ్మతులకు జడ్‌పిటిసి మాజీ సభ్యులు, డాక్టర్ విభావం అధ్యక్షులు డాక్టర్ పాలూరి బోసిబాబు రూ.లక్ష విరాళం అందించారు. ఎన్నికల్లో జ్యోతుల నెహ్రూను గెలిపిస్తే క్రిస్మస్ రోజున రూ.లక్ష విరాళం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు జ్యోతుల ఫౌండేషన్ అందించిన రూ.లక్ష చెక్కును రెవరెండ్ మాగాపు రాజ్‌కుమార్‌కు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా బోసుబాబును ఘనంగా సత్కరించారు. బోసుబాబు మాట్లాడుతూ జ్యోతుల ఫౌండేషన్ ద్వారానే ఈ మొత్తాన్ని అందించామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాటమస్వామి, పాస్టర్ రాజకుమార్, సీయోను ప్రార్థన మందిరం సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



మాజీ ప్రధాని మన్మోహన్‌కు సంతాపం

ప్రజాశక్తి - యంత్రాంగం

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి పలువురు నాయకులు సంతాపం తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసినివాళులర్పించారు.

రాజమహేంద్రవరం రూరల్ : కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి ఘనంగా నివాళులు అర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ మృతి నేపథ్యంలో ప్రభుత్వం ఏడు రోజులు సంతాప దినోత్సవాలు ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు. కోటిపల్లి బస్టాండ్ వద్ద వైసిపి జిల్లా అధ్యఒఉడు చెల్లుబోయిన వేణు అధ్యక్షతన సంతాపం తెలిపారు. మన్మోహన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తాళ్లపూడి : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివని తహశీల్దార్ రవీంద్రనాథ్ అన్నారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గణాంక అధికారి జోడాల వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిటి భారతి, ఆర్ఐ రామకృష్ణ, సర్వేయర్ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలుపుతున్న కలెక్టర్ ప్రశాంతి

పెరవలి : మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరిగెల అరుణకుమారి అన్నారు. మన్మోహన్ మృతికి ఆమె ప్రగాఢ సంతాపం తెలిపారు

కడియం : మండలంలోని బుర్రిలంక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మన్మోహన్ మృతికి పలువురు నాయకులు సంతాపం తెలిపారు. రాజమహేంద్రవరం రూరల్ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ తాడాల కొండరాజు మాట్లాడారు. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జెటి.రామారావు, ఉలిశెట్టి సత్తిబాబు, యాళ్ల వీరభద్రరావు, పాఠంశెట్టి చినమహాలక్ష్మినాయుడు, బిఎస్ఎన్.రాజు, రత్నం వెంకట్రావు, తీగిరెడ్డి సూరిబాబు, నాగిరెడ్డి గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

చాగల్లు : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల పార్టీలకు అతీతంగా పలువురు సంతాపం తెలిపారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలకుర్తి ప్రభాకర్‌చౌదరి, పోతురాజు పుల్లారావు, బి.రాంబాబు, గంద్రోతు సూర్యనారాయణ, మాజీ ఎంపిపి కేతసాహెబ్, ఎంపిపి మట్ట వీరస్వామి, సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, నాయకులు ఆళ్ల హరిబాబు, కోడూరు ప్రసాద్, కరటూరు సతీష్, ఎన్.శ్రీరామ్‌చౌదరి, జి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మతికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రంగా శ్రీను సంతాపం తెలిపారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మన్మోహన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డి.సూర్యనారాయణ, మోర్తా అబ్బులు, మట్టా రాము, పేర్ల గణేష్, ఐల శేషగిరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

అటకెక్కిన ఇరిగేషన్ ప్రాజెక్టులు

ప్రజాశక్తి - సీతానగరం

మీడియాతో మాట్లాడుతున్న జక్కంపూడి రాజా

రాజానగరం నియోజకవర్గంలో గతంలో మంజూరు చేయించిన ఇరిగేషన్ ప్రాజెక్టులను కూటమి ప్రభుత్వం అటకెక్కించిందని మాజీ ఎంఎల్ఎ జక్కంపూడి రాజా విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. నియోజకవర్గంలో కూటమి పాలన అస్తవ్యస్తంగా ఉందన్నారు. కాంట్రాక్టర్లను పిలిచి పర్సెంటేజ్ డిమాండ్ చేస్తున్నారన్నారు. ఫలితంగా 90 శాతం పూర్తయిన సీతానగరం రోడ్డు పని కూడా ఆగిపోయిందన్నారు. ఇసుక, మట్టి, మద్యం షాపులు, అలాగే ఉద్యోగుల బదిలీలు, పోస్టింగులకు పూర్తిగా దోపిడీయే ఎజెండాగా పాలన సాగుతుందన్నారు. చిన్న పనికోసం వెళ్లినా రూ.500 నుంచి రూ.లక్షల వరకూ వసూలు చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు వాళ్లకు రూ.5వేలు, వీళ్లకు రూ.5వేలు అంటూ సాయం చేసినట్టు ప్రచారం చేసుకున్నారన్నారు. అధికారంలోకి వచ్చాక రూ.5వేలు కాదుకదా ఐదు పైసలు కూడా ఎవరికీ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. రూ.91 కోట్లతో తొర్రిగడ్డ రివర్స్ పంపింగ్ స్కీమ్, రూ.38 కోట్లతో మైనర్ ఇరిగేషన్ స్కీమ్, రూ.215 కోట్లతో ప్రతి ఇంటికీ గోదారి నీరు ఇలా ఎన్నో స్కీమ్‌లను తమ హయాంలో మంజూరు చేయించామన్నారు. ప్రస్తుతం వీటన్నింటినీ అటకెక్కించారన్నారు. సీతానగరం మండలం రఘుదేవపురంలో 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయించామని, దీన్ని కూడా పట్టించుకోవట్లేదన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన సాగించాలని హితవు పలికారు.

మతోన్మాదం నుంచి దేశాన్ని కాపాడుకోవాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం ప్రతినిధి

దేశంలో మతోన్మాదం పెచ్చుమీరుతుందని, మతతత్వ శక్తుల నుండి దేశాన్ని కాపాడుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సుబ్రహ్మణ్య మైదానంలో సిపిఐ శతవసంతాల ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బహిరంగ సభను నిర్వహించారు. తొలుత సిపిఐ కార్యాలయం నుంచి సభా ప్రాంగణం వరకూ ఎర్ర సైన్యం కవాతు నిర్వహించారు. అనంతరం జిల్లా కార్యదర్శి తాటిపాక మధు అధ్యక్షతన నిర్వహించిన సభలో రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సిపిఐ కార్మికులు, కర్షకులు, అణగారిన వర్గాల తరపున పోరాడుతుందన్నారు. నేటి మతవాద పాలనకు వ్యతిరేకంగా సిపిఐ పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ వందేళ్ల వారసత్వాన్ని కాపాడుకుంటామన్నారు. దేశంలో 100 ఏళ్ల చరిత్ర ఉన్న పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు. బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ పుత్రిక అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను కించపరిచే విధంగా కేంద్రంలో బిజెపి నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు. అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర మంత్రి అమిత్‌షాపై నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. నెహ్రూను కించపరిచే విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. వాజ్‌పేయి శతజయంతి వేడుకల్లో అవినీతి కుంభకోణంలో ముఖ్య పాత్రధారిగా ఉన్న విశాఖ డెయిరీ చైర్మన్‌ను బిజెపిలో చేర్చుకోవడం దాని వైఖరిని నిదర్శనమన్నారు. విద్యుత్ భారాలను తొలగించాలన్నారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ మాట్లాడుతూ అంబేద్కర్‌ను కించ పరిచిన అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలన్నారు. సెకితో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న విద్యుత్తు కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సభలో సిపిఐ నగర కార్యదర్శి వి.కొండలరావు జట్టు లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సప్ప రమణ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సిపిఐ కార్యకర్తల కవాతులో పాల్గొన్న రామకృష్ణ తదితరులు

రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకోవాలి

ప్రజాశక్తి – చాగల్లు

ఎస్‌సి వర్గీకరణ విషయంలో జిల్లా యూనిట్ కాకుండా రాష్ట్ర యూనిట్‌గా తీసుకోవాలని ఎస్‌సి వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జోన్ –2 చైర్మన్ జొన్నకూటి వరప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఏలూరు విచ్చేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతిపత్రాన్ని అందజేశారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు వర్గీకరణ అంశంపై ప్రభుత్వం త్వరిత గతిన దృష్టి సారించి ఉపకులాలకు సామాజిక న్యాయం చేయాలన్నారు. ప్రధానంగా రాష్ట్ర వ్యాప్తంగా 15,004 గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రచురించిన కులాల వివరాలు తప్పుల తడకగా ఉన్న విషయాన్ని కమిషన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. వీటిపై సంబంధిత తహశీల్దార్, ఆర్‌డిఒ, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని కమిషనర్ సూచించారన్నారు. ఈ కార్యక్రమాల్లో కొవ్వూరు నియోజకవర్గ ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

నిడదవోలు : ఎస్‌సి వర్గీకరణలో జిల్లాను యూనిట్‌గా తీసుకోవాలని దళిత వర్గాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెట్టే రాజు కోరారు. ఈ మేరకు పలు అంశాలపై వినతి పత్రాన్ని శుక్రవారం ఏలూరు విచ్చేసిన వన్ మ్యాన్ కమిషనర్ రాజీవ్ రంజన్ మిశ్రాకు అందజేశారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఎస్‌సి వర్గీకరణ అంశంపై ప్రభుత్వం త్వరిత గతిన దృష్టి సారించి ఉపకులాలకు సామాజిక న్యాయం చేయాలన్నారు. ఆయన వెంట యర్ర నాగమల్లేశ్వరావు, కె.రామకృష్ణ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

నేరాలు ఘోరాలు

మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో జైలు

ప్రజాశక్తి – అలమూరు

మద్యం తాగి వాహనం నడిపిన కేసులో ఓ వ్యక్తికి స్థానిక కోర్టులో 6 నెలల 15 రోజుల జైలుశిక్ష విధిస్తూ జడ్జి శుక్రవారం తీర్పు నిచ్చారు. ఎస్ఐ ఎం.అశోక్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చెముడులంకకు చెందిన ఒక వ్యక్తి మద్యం తాగి ద్విచక్ర వాహనం నడుపుతుండగా పోలీసులు పట్టుకున్నారు. నిందితుడికి బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించి, మితిమీరి మద్యం తాగినట్లు తేలడంతో కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచామన్నారు. కేసును విచారించిన స్థానిక జూనియర్ సివిల్ కోర్టు మేజిస్ట్రేట్ జి.ప్రవీణ్ కుమార్ నిందితుడికి 6 నెలల 15రోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పునిచ్చినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

సారా, మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి – పెద్దాపురం

పట్టణంలో శుక్రవారం నిర్వహించిన దాడుల్లో 10 లీటర్ల సారాను, ఒక బైకును స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సిఐ అర్జున్ రావు తెలిపారు. కాట్రావులపల్లిలో నిర్వహించిన దాడుల్లో 6 లిక్కర్ బాటిల్స్ స్వాధీనం చేసుకుని ఒకరిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి–గొల్లప్రోలు

గొల్లప్రోలు గ్రామానికి చెందిన కొమిరెడ్డి వాసు అదృశ్యంపై శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 21న కొమిరెడ్డి రమణ పెద్ద కుమారుడైన వాసు ఉల్లిపాయల వ్యాపార నిమిత్తం ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. అప్పటినుంచి గాలించగా ఎక్కడా ఆచూకీ లభించలేదు. దీంతో రమణ గొల్లప్రోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ ఎన్.రామకృష్ణ కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నటు తెలిపారు.

కొట్లాటపై కేసు నమోదు

ప్రజాశక్తి–గొల్లప్రోలు

మండలంలోని కొడవలి గ్రామ శివారున రెండు గ్రూపులు ఘర్షణకు దిగాయి. గ్రామానికి చెందిన తాడిపతి అప్పారావు అదే గ్రామానికి చెందిన ఎరికిరెడ్డి శ్రీను గ్రూపులు ఘర్షణ పడి కొట్లాడుకున్నారు. ఈ కొట్లాటపై ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఎన్.రామకష్ణ తెలిపారు

పేకాట స్థావరంపై దాడి

ప్రజాశక్తి–గొల్లప్రోలు

మండలంలోని దుర్గాడ గ్రామ శివారులో పేకాట శిబిరంపై దాడి చేసినట్టు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి రూ.1,460ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 10 మందికి జరిమానా

ప్రజాశక్తి – జగ్గంపేట

మద్యం తాగి వాహనాలు నడిపిన పదిమందికి జరిమానా విధించినట్లు స్థానిక సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జగ్గంపేట సర్కిల్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. దీనిలో భాగంగానే మద్యం తాగి వాహనం నడుపుతున్న 10 మందిని అదుపులోకి తీసుకుని వారిని కోర్టులో హాజరపరచగా జడ్జి ఒక్కొక్కరికీ రూ 10,000 చొప్పున జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాల మరణ సంఖ్య తగ్గించే భాగంగా వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన సూచించారు.

37 మందిపై బైండోవర్ కేసులు

ప్రజాశక్తి – జగ్గంపేట

రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడి పందేలు, గుండాటలు, జూద క్రీడల్లో పాల్గొన్న పాత కేసుల్లో ఉన్న వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిర్లంపూడి 12 మంది, జగ్గంపేటలో 13 మంది, గండేపల్లిలో 12 మందిని ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. కిర్లంపూడి, జగ్గంపేట, గండేపల్లి ఎస్ఐలు జి.సతీష్, టి.రఘునాథరావు, శివ నాగబాబు ఉన్నారు.

పరిస్థితి విషమించి యువకుడు మృతి

ప్రజాశక్తి – సీతానగరం

అప్పుల బాధ తాళలేక ఈ నెల 1న ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందాడు. ఉండేశ్వరపురం గ్రామానికి చెందిన తలారి ప్రభాకర్ అవివాహితుడు. అవసరాల నిమిత్తం దొరికన చోటల్లా అప్పులు చేశాడు. వాటిని తీర్చేదారి లేక ఈ నెల 1న ఇంట్లోని తన గదిలో లుంగీతో ఉరి వేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే అతన్ని స్థానికు అసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడ నుంచి రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం మరణించాడు. ప్రభాకర్ తమ్ముడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీతానగరం ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపారు.

పేకాడుతున్న ఐదుగురు అరెస్టు

ప్రజాశక్తి – సీతానగరం

సీతానగరం ఎస్ఐ రాంకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు రఘుదేవపురంలో పేకాట శిబిరంపై దాడి చేశారు. పేకాడుతున్న ఐదుగురిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.550 నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ వాసంశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార కిట్ల పంపిణీ

ప్రజాశక్తి – నిడదవోలు

నిడదవోలు సామాజిక ఆరోగ్య కేంద్రంలో టిబి బాధితులకు రీచ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఫైయాజ్ పౌష్టికాహార కిట్లను శనివారం పంపిణీ చేశారు. ఫార్మసిస్ట్ పావని వ్యాధిగ్రస్తులకు బ్లాంకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రీచ్ ప్రాజెక్టు సిబ్బంది వర్మ, రాంబాబు, సిబ్బంది ఎస్.పోతురాజు, రాజ్‌కుమార్, సమీర్ బృంది పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు మహాసభలకు డాక్టర్ తరపట్ల

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

కనుమరుగవుతన్న జానపద కళా సంపద, మాతృ భాషా పరిరక్షణకు విశేష కృషి చేస్తున్న నన్నయ విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధిపతి డాక్టర్ తరపట్ల సత్యనారాయణ ఈ నెల 28, 29న విజయవాడలో నిర్వహిస్తున్న 6వ ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొననున్నారు. కనుమరుగు అవుతున్న జానపద కళాసంపద–రక్షణ ప్రణాళికలు అనే అంశంపై ఆయన ప్రసంగించనున్నారు. ప్రపంచీకరణతో మన సంస్కృతీ సాంప్రదాయాల్లో వచ్చిన మార్పుల నేపథ్యంలో మాతృభాషా పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సభలో ఆయన వివరించనున్నారు. డాక్టర్ తరపట్ల సత్యనారాయణను విశ్వ విద్యాలయ ఉప కులపతి ఆచార్య శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్రిన్సిపల్ ఆచార్య జ్యోతిర్మయి మరియు అధ్యాపకులు అభినందించారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

స్వయం సహాయక సంఘాలకు రుణాలివ్వాలి

ప్రజాశక్తి –రాజమహేంద్రవరం రూరల్

స్వయం సహాయక సంఘాలకు రుణాలను మంజూరు చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి బ్యాంకర్లను కోరారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో త్రైమాసికానికి సంబంధించి జిల్లా స్థాయి సమీక్షా కమిటీ, జిల్లా కన్సల్టేటివ్ కమిటీ సమావేశం జరిగింది. దీనికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అక్టోబర్‌లో జరిగిన సమావేశంలో చర్చించిన అంశాలపై సమీక్షించారు. 2024–25 త్రైమాసిక ప్రణాళిక అమలు పురోగతి, ప్రాధాన్యత అంశాలు, అల్పాదాయ వర్గాల ఆర్థిక చేకూర్పు, వ్యవసాయ అనుబంధ రంగాల రుణ ప్రణాళిక ప్రగతి, విద్యా సంబంధ రుణాలు, టిడ్కో ఇంటి రుణాలు, హౌసింగ్ రుణాలు, ఎస్ హెచ్ జి బ్యాంక్ లింకేజీ, వికసిత భారత్, విశ్వ కర్మ యోజన, కేంద్ర ప్రభుత్వ పథకాలకు బ్యాంకు రుణాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సీజన్లో రైతులకు రుణ ప్రణాళికలో భాగంగా స్వల్ప కాలిక రుణాలు 64.84 శాతం మందికి అందించారన్నారు. కౌలు రైతులకు సంబంధించి 1,08,464 సిసిఆర్‌సి కార్డులు జారీ చేశామని, ఇప్పటి వరకు సుమారు 30,179 మందికి సుమారు రూ.150.05 కోట్ల మేర రుణాలు అందాయన్నారు. జిల్లాలో 20,515 స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ.1,421.56 కోట్ల రుణ లక్ష్యానికి 9,478 గ్రూప్‌లకి రూ.592.99 కోట్లు మంజూరయ్యాయన్నారు. నూతన పాలసీ ప్రకారం ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ రంగాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. డిసిసిబి, యుకో, కోడాక్ తదితర బ్యాంకుల లక్ష్య సాధనలో వెనుకబాటుపై వివరణ కోరారు. రానున్న డిసిసి సమావేశానికి ముఖ్య అధికారులు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. డిసిసి కన్వీనర్, డిజిఎం ఎ.విశ్వేశ్వరరావు, నాబార్డు ఎజిఎం వైఎస్.నాయుడు, ఆర్‌బిఐ ప్రతినిధి సిహెచ్.నవీన్‌కుమార్, ఇతర జిల్లా అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

పరీక్ష పే చర్చలో నూరుశాతం రిజిస్టర్ అవ్వాలి

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

పరీక్ష పే చర్చ కార్యక్రమానికి సంబంధించి నూరు శాతం రిజిస్ట్రేషన్ అవ్వాలని ఉపాధ్యాయులను డిఎస్ఇఒ వాసుదేవరావు ఆదేశించారు. జిల్లాలోని ప్రధానోపాధ్యాయులతో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ త్వరలో నిర్వహించనున్న పరీక్ష పే చర్చా కార్యక్రమంలో అన్ని పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ఆరు నుండి పది తరగతుల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విధిగా నమోదవ్వాలన్నారు. ఉపాధ్యాయులు విధిగా తొమ్మిది గంటల లోపు హాజరవ్వాలన్నారు. విద్యార్థుల హాజరును 9.30 గంటల్లోకి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. 9 గంటల దాటిన తర్వాత హాజరు నమోదు చేస్తే ఆబ్సెంట్‌గా పరిగణిస్తామన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథక నిర్వహణ కూడా సమర్థవంతంగా చేపట్టాలన్నారు. విద్యార్థులందరూ పాఠశాలలోనే భోజనం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అందజేసిన అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం నూరు శాతం సిలబస్ పూర్తి చేయాలన్నారు. విద్యార్థులు రాసిన నోట్ బుక్‌లను ఉపాధ్యాయులు సరిదిద్ది రిమార్కుల రాయాలన్నారు. రానున్న రోజుల్లో పాఠశాల మానిటరింగ్ ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రధానోపాధ్యాయులు తరచూ అన్ని తరగతుల ఉపాధ్యాయుల పనితీరును పరిశీలిస్తూ, నివేదికకు ఉంచుకోవాలన్నారు. రికార్డులన్నీ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. పాఠశాల పని దినాలు, సెలవుల వివరాలు, ఉపాధ్యాయుల సెలవుల వివరాలు హెచ్ఎంల వద్ద ఉండాలన్నారు. పాఠశాల ఆవాస ప్రాంతంలో బడి బయట పిల్లలు ఎవరూ ఉండరాదని, డ్రాప్ ఔట్‌లపై దృష్టి పెట్టాలన్నారు. అపార్ నెంబర్ రాని విద్యార్థులకు ఎందుకు రాలేదనే కారణాలు రాసి శనివారం మధ్యాహ్నం లోపు తమ కార్యాలయానికి అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎపిఒ సురేష్ రాజు, సత్తిబాబు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్

ప్రజాశక్తి – సీతానగరం

స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం టిడిపి రాజానగరం ఇన్‌ఛార్జి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్‌ను నిర్వహించారు. స్త్రీ, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి హాజరయ్యారు. టిడిపి కేంద్ర కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌కు ప్రజలు పోటెత్తారు. పలు సమస్యలపై అర్జీలను అందించారు. అర్జీదారులతో మంత్రి సంధారాణి, రుడా చైర్మన్‌ణ వెంకటరమణ స్వయంగా మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అర్జీదారులకు వారు ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

చెల్లి రామ్‌కు స్వామినేని, త్రిపురనేని అవార్డు

ప్రజాశక్తి – యానాం

యానాంకు చెందిన ప్రముఖ కవి చెల్లి రామ్ స్వామినేని, త్రిపురనేని అవార్డుకు ఎంపికయ్యారు. ఐ.పోలవరానికి చెందిన పుల్లెపు తాతయ్య మెమోరియల్ అసోసియేషన్ ఈ అవార్డును అందించనుంది.జనవరి 5న ఐ.పోలవరం హైస్కూల్లో జరిగే సభలో రామ్ ఈ అవార్డును అందుకోనున్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి – యానాం

స్థానిక మెట్టకూరు గణపతి నగర్‌లో పిడబ్ల్యూడీ ద్వారా నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. నాణ్యమైన మెటీరియల్ ఉపయోగించాలని అధికారులకు సూచించారు. అదే గ్రామంలో డ్రెయినేజీ అస్తవ్యస్తంగా ఉండడంతో పూడికలు తీయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిడబ్ల్యూడి ఎఇ కాళ్ళ నాగరాజు, జెఇ జ్యోతిరాజు, నక్కల సుబ్బన్న, కాకి నాగేశ్వరరావు, పంపన దుర్గారావు, గణేష్, ఏసు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి మోడల్ పేపర్స్ అందజేత

ప్రజాశక్తి – చాగల్లు

చాగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 10వ తరగతి యుటిఎఫ్ మోడల్ పేపర్స్‌ను యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు విడి.గంగాధర్, దాతలు పిజిటి ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమేష్ అందించారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు వి.శ్రీనివాస్, యుటిఎఫ్ మండల సహాధ్యక్షులు టి.సత్తిరాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జ్యోతుల నవీన్

ఐక్యంగా పనిచేయాలి

టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజాశక్తి–గోకవరం

గ్రూపు తగాదాలు లేకుండా అందరూ ఐక్యంగా పనిచేయాలని టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ టిడిపి నాయకులు, కార్యకర్తలకు సూచించారు. గోకవరంలో టిడిపి మండల సమావేశం ఆ పార్టీ మండల అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ అధ్యక్షత శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పలువురు నాయకులు నవీన్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో అధిక సంఖ్యలో టిడిపి సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. గ్రామ సమస్యలు, ప్రజా సమస్యలు తెలుసుకుని తమకు తెలియజేస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామనఆనరు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సమర్థులైన నాయకులను అభ్యర్థులుగా నిలబెట్టుకుందామని తెలిపారు. ఎన్నికల్లో కష్టపడిన ప్రతి కార్యకర్తను ఆదుకోవాలని, కాపాడుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌విఎస్.అప్పలరాజు, సూరంపాలెం ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ ఉంగరాల రాము, అడప భారత్ బాబు, కాకినాడ జిల్లా డాక్టర్స్ విభాగం అధ్యక్షులు డాక్టర్ పాలూరి బోసుబాబు, జనపరెడ్డి సుబ్బారావు, గాజింగం సత్తిబాబు, దాసరి తమన్న దొర, బదిరెడ్డి అచ్చన్న దొర, గోకవరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రాయవరపు శ్రీను, కామరాజుపేట సర్పంచ్ అడపా వెంకట్రావు, బత్తుల సత్తిబాబు, గోకవరం మండలం సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం

O.S.No.9/2024

Between:-
Gedala Trimurthulu ..Plaintiff
And
Vanga Muni Kumari and Others
...Deffendants

1. Vanga Muni Kumari wife of Raja Sekhar, Hindu, aged 32 years, resident of D.No.23-15-11, Flat No. B-1, Sri Vijaya Srinivasa Apartments, Subash Nagar, Rajamahendravaram, E.G. District. RJCJC.
2. Vanga Raja Sekhar son of Venkata Trinadh, Hindu, aged 36 years, resident of Door No. 23-15-11, Flat No. B-1, Sri Vijaya Srinivasa Apartments, Subash Nagar, Rajamahendravaram, East Godavari District. RJCJC

...1,2 Deffendants

పై నంబరు దావాలో 1,2,ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. **22-01-2025** సం॥రం తేదీ ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. తేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **కె.భరణికుమార్**
27-12-2024 అడ్వకేట్, రాజమండ్రి

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీ గండేపల్లి సత్తిబాబు తండ్రి.గండేపల్లి భూషణం గార్కి గండేపల్లి గ్రామంలో గల డాక్యుమెంట్ నెం.9111/2023 శెటిల్‌మెంటు దస్తావేజు పొందియున్నారు. సదరు ఆస్థిని వెరిటాస్ ఫైనాన్స్ ప్రైవేటు లిమిటెడ్, రాజమహేంద్రవరం బ్రాంచ్ నందు ఋణం తీసుకొనుచున్నారు. సదరు ఆస్తికి సంబందించిన డాక్యుమెంట్ ఒరిజినల్ రిజిష్టర్ దాస్తావేజు నెం.5110/2014. ఈ డాక్యుమెంట్ జిరాక్సు నిమిత్తం గండేపల్లి ఇంటిదగ్గర నుండి రాజమహేంద్రవరం వచ్చే దారిలో పడిపోవడం జరిగింది. వెరిటాస్ ఫైనాన్స్ ప్రైవేటు లిమిటెడ్, రాజమహేంద్రవరం బ్రాంచ్ నుండి నా క్లయింట్ ఋణాన్ని వినియోగించు కుంటున్నారు. ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ పోయిన దృష్ట్యా ప్రత్యామ్మాయంగా శెటిల్‌మెంటు దస్తావేజు 9111/2023 ఒరిజనల్ డాక్యుమెంటు సదరు బ్రాంచ్‌కు అవసరమైన అన్ని డాక్యుమెంట్స్‌తోపాటు డిపాజిట్ చేస్తున్నారు. కావున ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు ఒరిజినల్ డాక్యుమెంట్స్ కనుగొన్న లేదా పైన తెలిపిన నా క్లయింట్ చిరునామాకు వాపసు చేయగలరు. ఇంకనూ తెలియజేయునది ఏమనగా ఈ డాక్యుమెంట్స్ దొరికిన వారు వాటిని వినియోగించిన ఎడల చట్ట విరుద్దముగా మరియు వారిపై అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడును. కావున ఈ ప్రకటన జారీ చేయడమైనది.

ఎస్. తాతారెడ్డి
అడ్వకేట్/నోటరి
రామచంద్రాపురం, రామచంద్రాపురం
27-12-24 సెల్ 98866960337

In the Court of The Principal Junior Civil Judge at Kakinada

O.S. No.489/2020

Beetween :-
Canara Bank (Previously Sindicate Bank) Represented by its Senior Branch Manager, Vakalapudi Branch, Kakinada
...Plaintiff
and
Ponduru Sridevi and others
...Defendants

To
D1) Ponduru Sridevi W/o. Trinadha Rao, R/o.D.No.1-357, Rayudupalem, Kakinada. Kakinada Dist.
D2) Katikidala Kishore kumar, S/o. Vishnu, R/o. D.No.70-2b-4, Market Street, Ramanayyapeta, Kakinada-5, Kakinada Dist.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాద్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.10-01-2025** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥**10:30**ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

V.Venkata Ramana Murthy
Advocate, Kakinada
Cell : 9866033899

NAME CHANGE

By this deed I the under signed VELLANKI RAMESH (Correct Surname & Name in my Aadhar Card No. 7788 8899 0211) previously called VELLAMKI RAMESH, resident of Door No. 6-06, Rama Krishna Bhaktha Mandiram, NALLAJERLA, Nallajerla Mandalam, East Godavari dt, A.P. India, solemnly declare-
1. That for and on behalf of myself and my parents and remitter issue wholly renounce/relinquish and abandon the use of my former Sur name of VELLAMKI RAMESH, (in My Passport bearing No. G0822034) and in place of I do hereby assume from this date the name/surname of VELLANKI RAMESH, and so that I and my parents and remitter issue may here after be called, known and distinguished not by former name/surname, but assumed name/surname VELLANKI RAMESH, S/o Venkateswara Rao, mother name-Vijaya Bharathi Vellanki
Spouse name-Sireesha Vellanki

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రామచంద్రపురం

E.P 73/19 IN 0.S. 198/2004

Between:
MS Kanakatala Venkata Lakshmi ...Petitioner/DHR
And
ShekJafar ali and Another ...Respondanted/JDR

JDR-1: Shek Jofar ali,s/o ali, muslim, Male, 40years, D.No:5-11-5, propretar of Limra Enterprises, Burugunta Tank, Mandapeta town & Mandal, Dr. B.R.A.Konaseema District, Alamuru PJC
JDR-2: Limra Enterprises, Rep. By its propreitar shek Jafar ali, s/o ali, Muslim, Male, 40 yours, D.No: 5-11-5, Burugunta tank, Mandapeta town,Mandal, Dr.B.R.A. Konascema District, Alamur PJCJ.

ప్రకటన

మీకు పై నెంబర్ కేసులో పిటిషనర్ / డి.హెచ్.ఆర్ తరుపున కోర్టు వారి ఆర్డరుపై ఆర్డరు 21, రూల్-64, రూల్-66, ఎన్ని సార్లు మీకు నోటీసులు పంపినను మీరు బుద్ధి పూర్వకంగా తీసు కొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు ఆర్డరు వేశారు. మీరు **ది.07-01-2025** తేదీన కోర్టువారి ఎదుట ఉదయం **10.30ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గానీ హాజరు కావలెను. లేని యడల శ్రీ కోర్టు వారు పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

Surampudi Gangadharam
Advocate,Ramachandrapuram
Cell No.8977474986

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

A.S No:6/2020

Between:-
1) ప్రిన్సిపల్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ముమ్మిడివరం & అదర్స్ **...అప్పీలెంట్స్**
Vs
1) భూసారపు గురవయ్య
2) ఉంగరాల చిన్న S/o not known, యానం, pin: 533464 **...రెస్పాండెంట్స్**

ఈ పై నెంబరు అప్పీలు నందు 2వ రెస్పాండెంట్ అయిన ఉంగరాల చిన్న గారికి ఎన్ని పర్యాయములు నోటీసులు జారీ చేసి యున్నను అమలు జరిగి ఉండలేదు. ఈ కారణంగా పై కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. సదరు అప్పీలు వాయిదా **ది.31-12-2024వ** తేదీన అయి ఉన్నది. సదరు వాయిదా తేదీన ఉదయం **10.30** ని॥లు మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడుననీ తెలియజేయడమైనది.

వాయిదా తేది 31-12-2024

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వనము చంద్రశేఖర్ రావు
సహాయ ప్రభుత్వ న్యాయవాది
అమలాపురం అమలాపురం
27-12-2024 సెల్ 9912255333

పురపాలక సంఘ కార్యాలయం, కొవ్వూరు

ఆర్.ఓ.సి. నెం. 10(7)/2024/ఇ1 **తేది. 27-12-2024**

ఇ-ప్రొక్యూరుమెంట్ టెండరు నోటీసు

కొవ్వూరు పురపాలక సంఘ సాధారణ నిధులు మరియు 15వ ఆర్థిక సంఘ నిధులతో మొత్తము రూ. 57.41 లక్షల విలువ గల (8) పనులకు చేయుటకు టెండర్లను ఇ-ప్రొక్యూరుమెంట్ ప్లాట్ ఫామ్ ద్వారా ప్రకటించబడినది. వివరములకు http://tender.e-procurement.gov.in దర్శించండి.

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు	: తేది.27-12-2024 మధ్యాహ్నం గం॥ 1.00 నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ ముగింపు	: తేది.10-01-2025 న సాయంత్రం గం॥ 4.00లకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు	: తేది.10-01-2025 న సాయంత్రం గం॥ 4.30 వరకు
4) టెండర్లు తెరచుట	: తేది.10-01-2025 న సాయంత్రం గం॥ 5.00 నుండి

సం/- **టి.నాగేంద్రకుమార్**
కమిషనర్
కొవ్వూరు పురపాలక సంఘము

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RASECC, రాజమండ్రి (05254)

ముందస్తు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 (5) & (6) నిబంధనల ప్రకారము జారీచేయబడినది)

దిగువ వారికి నోటీసు జారీ చేసిన తేది : **17.12.2024**

1వ దరఖాస్తుదారు: **శ్రీమతి దాపర్తి అనూష, భర్త : లక్ష్మి నరసింహారావు,** డి.నెం.1-120, సాయిబాబా గుడి దగ్గర, గౌరీపట్నం గ్రామం, దేవరపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా మొబైల్ : 9908739990, 0883-2434219. **మరొక చిరునామా :** కేరాఫ్ ఎమ్.ఆర్. గ్రానైట్స్, కొండగూడెం గ్రామం, కనకదుర్గమ్మ గుడి దగ్గర, గౌరీపట్నం, పశ్చిమ గోదావరి జిల్లా -534313, మొబైల్ : 9908739990, 9951929999. **2వ దరఖాస్తుదారు : శ్రీ దాపర్తి లక్ష్మి నరసింహారావు, తండ్రి : డి.అచ్యుతరావు,** డి.నెం.1-120, సాయిబాబా గుడి దగ్గర, గౌరీపట్నం గ్రామం, దేవరపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా. మొబైల్ : 9908739990, 0883-2434219. **మరొక చిరునామా :** కేరాఫ్ ఎమ్.ఆర్.గ్రానైట్స్, కొండగూడెం గ్రామం, కనకదుర్గమ్మ గుడి దగ్గర, గౌరీపట్నం, పశ్చిమ గోదావరి జిల్లా - 534313, మొబైల్ : 9908739990, 9951929999 **(LAP LOAN A/c No. 37040624950)**

సర్ఫేసి చట్ట 2002 ప్రకారం, భద్రతా ఆసక్తి (అమలు) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8(6) r/w 9(1) కింద నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్ లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు దిగువ సంతకందారు అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రాజమండ్రి మెయిన్ బ్రాంచ్, తూర్పు గోదావరి జిల్లా** యొక్క అధీకృత అధికారి **తేది.03.10.2024** న డిమాండ్ నోటీసును జారీచేసినారు. **(LAP LOAN A/c No. 37040624950)** కు చెంది **తేది.02-10-2024 నాటికి రూ.25,15,123.00 (అక్షరాల ఇరవై ఐదు లక్షల పదిహేను వేల నూట ఇరవై మూడు రూపాయలు మాత్రమే) + తేది.03-10-2023** నుండి పైన తెలిపిన సొమ్ముమీద కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు అయిన ఖర్చులు, కాస్ట్, ఛార్జీలు మొ॥నవి (తదుపరి చెల్లింపులు ఏమైనా ఉంటే ఖాతాకు మినహాయించబడును) నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించ వలసినదిగా కోరడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్ లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **స్వాధీనం** చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.08.12.2024**న **ప్రజాశక్తి** మరియు **ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలలో కూడా** రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.17.12.2024** న డిమాండ్ చేసిన నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును వర్తించు వడ్డీతో సహా ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

బ్యాంకుకు తనకా ఉంచబడిన స్థిరాస్తి వివరములు

రిజిష్టర్డు అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.815/2012, తేది.09-02-2012 నాటి శ్రీ దాపర్తి లక్ష్మినరసింహారావు, తండ్రి : శ్రీ డి.అచ్యుతరావు గారి పేరున గల ఆస్తి-డాక్యుమెంట్ ప్రకారం గల షెడ్యూలు :

షెడ్యూలు-ఎ : తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రి, రాజమండ్రి అర్బన్ మండలం, రాజమండ్రి గ్రంధి ప్రకాష్ నగర్, రాజమండ్రి మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, ఆర్.యస్.నెం.291 మరియు 292 లలోని ఎ.35.79 సెంట్లు పూర్తి విస్తీర్ణంలో తూర్పు వైపున ఎ.12.00 సెంట్లు భూమి లే అవుట్‌లుగా మార్చిన ప్లాట్లులోని ప్లాటు నెం.77, డి.నెం.86-2-21 గా గల 450 చ.గ.లు లేదా 376.470 చ.మీ.లు విస్తీర్ణంలోని కె.వి.యస్.ఆర్.ప్లాజా నందు 23.44 చ.గ.లు మున్సిపల్ కార్పోరేషన్ వారి రోడ్డు విస్తరణ కొరకు విడిచి పెట్టగా మిగిలిన 426.55 చ.గ.లు విస్తీర్ణం గల స్థలమునకు **హద్దులు : తూర్పు** : 30 అ.లు వెడల్పు లే అవుట్ రోడ్డు---45-00 అ.లు, **దక్షిణం** : ప్లాటు నెం.80 లోని స్థలము--85-30 అ.లు, **పడమర** : ప్లాటు నెం.76 లోని స్థలము---45-00 అ.లు, **ఉత్తరం** : ప్లాటు నెం.72 లోని స్థలము ---85-30 అ.లు.

పై హద్దుల మధ్య గల 426.55 చ.గ.లు విస్తీర్ణంలోని అవిభాజ్యపు మరియు అనిర్ధష్టపు ఉమ్మడి హక్కుతో అనగా 63.98 చ.గ.లు లేదా 53.49 చ.మీ.లు విస్తీర్ణం గల స్థలము అన్ని యీజిమెంటరి హక్కులు, నీటి వనరులు మొదలగు వాటితో సహా.

షెడ్యూలు -బి : కె.వి.యస్.ఆర్.ప్లాజా (స్టిల్ట్ + జి+3 పై అంతస్తులు) నందు మొదటి అంతస్తులోని 1730 చ.అ.లు ప్లింత్ ఏరియా (బాల్కానీలు, కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్) తో ప్లాటు నెం.ఎఫ్-2 నకు **హద్దులు : తూర్పు** : కామన్ కారిడార్ & మెట్లు & లిఫ్టు, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై.

తేది : **17.12.2024** సం/- అధీకృత అధికారి
ప్రదేశం : రాజమహేంద్రవరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా